విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 28 ఏప్రిల్ 2025 పేజీలు : 4 వేల : 2.00

## ఉగ్రదాడి ప్రతి భారతీయ పౌరుడిని తీవ్రంగా

# బాధించింది ప్రధాని మోడీ




ప్రధాని మోడీ మన్ కీ బాత్ 121వ ఎపిసోడ్‌లో భాగంగా మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. పహల్గాం ఉగ్రదాడి ప్రతి భారతీయ పౌరుడిని తీవ్రంగా బాధించిందని, దాడి ఘటనను దేశమంతా ఖండించిందన్నారు. పలు దేశాధినేతలు సైతం పహల్గాం ఉగ్రదాడిని ఖండించారని అన్నారు. ఈ సంక్షోభ సమయంలో దేశం ఐక్యంగా ఉండాలని విజ్ఞప్తి చేసిన మోడీ. ఉగ్రవాదులు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ దాడి కాశ్మీర్ సాధిస్తోన్న అద్భుతమైన పురోగతిని దెబ్బతీసేందుకు చేసిన తీవ్ర ప్రయత్నమని పేర్కొన్నారు. "ఇటీవలి సంవత్సరాలలో కాశ్మీర్ అపూర్వమైన వృద్ధిని సాధించింది. ప్రజాస్వామ్యం బలపడుతోంది. పర్యాటకం వేగంగా అభివృద్ధి చెందుతోంది. యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయి. ఇది నచ్చకే పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేశారు. టెర్రరిస్టులు కాశ్మీర్‌ను మరోసారి నాశనం చేయాలనుకుంటున్నారు" అని మోడీ వ్యాఖ్యానించారు.కాగా, జమ్ముకాశ్మీర్?లోని పహల్గాం ప్రాంతం బైసారన్ మైదాన ప్రాంతంలో ఉగ్రవాదులు మారణహోమం సృష్టించిన విషయం తెలిసిందే. కుటుంబంతో కలిసి సరదాగా టైమ్ స్పెండ్ చేసేందుకు వచ్చిన పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణరహితంగా కాల్పులు జరపారు. దీంతో 26 మంది అమాయక ప్రజలు మృతి చెందగా మరికొందరు బుల్లెట్ గాయాలకు తీవ్రంగా గాయపడ్డారు.

## తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది కేసీఆర్



ఎల్కతుర్తి లో జరుగుతున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభలో కెసిఆర్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు.అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి దొంగనాటకాలు ఆడారని సీరియస్ అయ్యారు. దళితబంధుతో రూ.12 లక్షలు, కల్యాణ లక్ష్మితో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం, రూ.4 వేల పెన్షన్, ఆడబిడ్డలకు స్కూటీలు వంటి అనేక పనికిమాలిన హామీలు ఇచ్చి ప్రజలను నిండా ముంచారని అన్నారు. అబద్ధాలు చెప్పడంలో కాంగ్రెస్ మించినోళ్లు ప్రపంచంలోనే ఎవరూ లేరని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల వేళ రాష్ట్రంలో ఎక్కడికి వెళితే.. అక్కడ ఆ దేవుడి మీద ఒట్టు వేసి.. దేవుళ్లను కూడా మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతోంది.. ఈ ఏడాదిన్నరలో ఏం వెలగబెట్టారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో బంగారం లాగా ఉన్న తెలంగాణలో మళ్లీ పదేళ్ల కిందటి పరిస్థితులు వచ్చాయని అన్నారు.నా కళ్ల ముందే మళ్లీ తెలంగాణ ఇలా మారుతుంటే తట్టుకోలేకపోతున్నానని ఆవేదన చెందారు. తులం బంగారం రాలేదు. ఇంటింటికీ మంచినీళ్లు రాలేదు. ఆర్టీసీల్లో మహిళల మధ్య గొడవలు సృష్టించి తెలంగాణను మళ్లీ కకావికలం చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో భూముల ధరలు అద్భుతంగా ఉండేవని.. ఏడాదిలోనే అంతా తలకిందులు చేశారని మండిపడ్డారు. పదేళ బీఆర్ఎస్ పాలనలో.. ఎక్కడో ఉన్న తెలంగాణను చాలా ముందకు తీసుకెళ్లిపోయాం.. పదేళ్లలో అద్భుతమైన పనులు చేసి చూపించాం.. ఎన్నో రంగాల్లో తెలంగాణను నంబర్‌వన్ చేశాం.. చెరువుల నిండా నీళ్లు.. రికార్డుస్థాయిలో పంటలు పండించాం.. తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసుకున్నాం.. అద్భుతమైన తెలంగాణను తయారు చేసుకున్నామని అన్నారు. 7,500 కొనుగోలు కేంద్రాలు పెట్టి ధాన్యం కొనుగోలు చేశాం.. మిషన్ భగీరథ, కేసీఆర్ కిట్స్, కంటివెలుగు, కళ్యాణలక్ష్మీ లాంటి పథకాలు ఎవరూ అడగకపోయినా అమలు చేశాం.. ఐటీ రంగంలోకి కొత్తగా 7 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు.తాము విచక్షణతో పనిచేశాం.. రాజశేఖర్ రెడ్డి హయాంలో తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీని అలాగే కొనసాగించామని అన్నారు. ఇలా పనిచేయడం చేతగాక హైడ్రా అనే ఒక దరిద్రాన్ని తీసుకొచ్చి ప్రజలను ఏడిపిస్తున్నారని మండిపడ్డారు. హెచ్‌సీయూ భూములు అమ్ముకుంటున్నారు. అసలు ఏ భూములు అమ్ముకోవాలి. ఏ భూములు అమ్మకూడదో విచక్షణ ఉండాలని సూచించారు. వందకు వందశాతం మళ్లీ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని.. అవసరమైతే డైరీల్లో రాసుకోండి అని సూచించారు. పోలీసులు కూడా జాగ్రత్తగా ఉండాలని.. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. అత్యుత్సాహం ప్రదర్శించొద్దని సూచించారు. ఇక నుంచి ఊరుకునే ప్రసక్తే లేదని.. నేను కూడా రేపటినుంచి బయల్దేరుతా ఒక్కొక్కరి సంగతి చూస్తా అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## రాజ్యాంగాన్ని రక్షించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే




**హుజూరాబాద్, ఏప్రిల్ 27( మన వార్త ప్రతినిధి):**
ఒక్క అడుగుతో మొదలై లక్షల మందితో జై బాపు,జై భీం,జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతంగా వాడ,వాడలా,గ్రామ,గ్రామాన కొనసాగుతుందని ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్,మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఆదివారం రోజున హుజురాబాద్ మండల పరిధిలోని కనుకులగిద్ద గ్రామంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ రాజ్యాంగ పరిరక్షణ పేరుతో భారీ పాదయాత్ర నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి అవలంబిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాల వల్ల దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదం వాటిల్లుతుందని,కాంగ్రెస్ పార్టీ మాత్రమే దేశాన్ని,ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తుందని అన్నారు.దేశంలో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణలో జై బాపు,జై భీం,జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతంగా సాగుతుందని,హుజురాబాద్ నియోజకవర్గం ముందువరసలో ఉందని అన్నారు.ఈ సందర్భంగా భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రణవ్ కు అభినందనలు తెలియజేశారు.అనంతరం రాజ్యాంగ పరిరక్షణ తామంతా కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.పాహెల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన వారికి సంతాపం తెలిపి,కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ,కూడా చైర్మన్,హుజురాబాద్ రాజ్యాంగ పరిరక్షణ ఇంచార్జి ఇనుగాల వెంకటరామిరెడ్డి,పరిరక్షణ పాదయాత్ర కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ రుద్ర సంతోష్,కరీంనగర్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి,ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ నాయక్,మండల శాఖ అధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు,మార్కెట్ చైర్మెన్ లు,డైరెక్టర్ల,ఇళ్ళంధకుంట దేవస్థాన చైర్మెన్,డైరెక్టర్లు,హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.




| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## ఉస్మానియా వైద్యులను అభినందించిన

# సీఎం రేవంత్ రెడ్డి



ఉస్మానియా వైద్యులను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి.షార్ట్ గట్ సిండ్రోమ్ తో బాధపడుతున్న ఓ 40 ఏళ్ల వ్యక్తి ఎన్ని ఆసుపత్రులు తిరిగినా లాభం లేకపోవడంతో చివరగా ఉస్మానియా ఆసుపత్రి ని సంప్రదించాడు. ఉస్మానియా ఆసుపత్రి వైద్య బృందం ఆ వ్యక్తికి శస్త్ర చికిత్స చేసేందుకు ముందుకు వచ్చింది. దేశంలోనే తొలిసారిగా పేగుమార్పిడి ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించింది.ప్రస్తుతం ఆ వ్యక్తి కోలుకుంటున్నాడు. అంతేగాక ద్రవ ఆహార పదార్థాలను సులభంగా తీసుకోగలుగుతున్నాడు. దీంతో ఈ ఆపరేషన్ ఒక్క తెలంగాణలోనే గాక యావత్ భారతదేశంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలోని వైద్యరంగంలోనే మొట్టమొదటి విజయవంతమైన పేగు మార్పిడి ఆపరేషన్ గా నిలిచింది. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ ఈ చారిత్రాత్మక విజయం మన రాష్ట్రానికే కాదు,దేశానికే గర్వకారణమని అన్నారు. అలాగే వైద్య బృందాన్ని అభినందిస్తూ.. పబ్లిక్ హెల్త్ కేర్ రంగం లో ఉస్మానియా జనరల్ ఆసుపత్రి వైద్యులు కొత్త బెంచ్ మార్క్ ను నెలకొల్పారని కొనియాడారు. అంతేగాక అంకితభావం, నైపుణ్యంతో మానవాళికి విశిష్ట సేవందిస్తున్నందుకు వైద్య బృందాన్ని, సిబ్బందిని ప్రశంసించారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు




**చిన్న శంకరంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్)ఏప్రిల్ 27**

25 సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ పార్టీని స్థాపించి 14 సంవత్సరాల అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహాత్ముడు కేసీఆర్ అని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పేదల కోసం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాల ప్రవేశపెట్టడం జరిగిందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజు అన్నారు, బిఆర్ఎస్ పార్టీ రజథోత్సవ వేడుకల్లో భాగంగా నేడు వరంగల్ లో జరిగే సభకు చిన్న శంకరంపేట మండలం నుండి భారీగా తరలి వెళ్లారు, మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి, అమరవీరులకు నివాళులర్పించి వరంగల్ సభకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు, అనంతరం టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజు జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయ్యాక పది సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రంలో పేదవారి కోసం కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, రైతుల కోసం రైతుబంధు రైతు బీమా వంటి పథకాలు తీసుకువచ్చి రైతులను ఆదుకోవడం జరిగిందని కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించి రైతుల కళ్ళల్లో ఆనందం చూసి మురిసిపడ్డ మహా గొప్ప వ్యక్తి కేసీఆర్ అని వారన్నారు, కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల లోపే ప్రజలలో తీవ్ర వ్యతిరేకతను చవి చూస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక హామీని కూడా పూర్తిగా నెరవేర్చలేదని కళ్యాణ లక్ష్మి తులం బంగారం, రైతు భరోసా ఏకకాలంలో రైతు రుణమాఫీ వంటి కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసిందని వారు అన్నారు, రాబోయే రోజుల్లో తెలంగాణకు మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కేసిఆర్ ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు బాగుపడతారని తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నట్లు వారన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు, జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, పూలపల్లి యాదగిరి యాదవ్, పడాల శ్రీనివాస్, వెంకట్రాంరెడ్డి, మంచాల లక్ష్మణ్, కృష్ణ, బాగా రెడ్డి, రవీందర్ రెడ్డి, స్వామిరాజ్ , పోచ గౌడ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# మల్యాలలో కదిలిన గులాబీ దండు



**మల్యాల. ఏప్రిల్ 27.మన వార్త ప్రతినిధి. కుందారపు రమేష్**

ఆదివారం వరంగల్లో జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ సభకు హాజరయ్యేందుకు మల్యాల మండల పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మండలంలో మొదట ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మండల నాయకులు, కార్యకర్తలు అందరు కలిసి పెద్ద ఎత్తున సభాస్థలికి తరలివెళ్లారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సభను సక్సెస్ చేయడమే మా లక్ష్యమని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు అన్నారు.

# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు




**మల్యాల. ఏప్రిల్ 27.మన వార్త ప్రతినిధి. కుందారపు రమేష్**

పార్టీ ఆదేశానుసారం మల్యాల మండల బీజేపీ సంచర్ సంయోగి ఉప్పు రామ్ కిషన్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు గాజుల మల్లేశం సూచన మేరకు తాటి పెల్లి గ్రామంలోని 288 బూత్ లో, బూత్ అధ్యక్షుడు మారెల్లి నాగరాజ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, జిల్లా కార్యదర్శి రాచర్ల రాములు, బూతు అధ్యక్షులతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని టీవిలో విక్షించారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం మాట్లాడుతూ మండలంలోని ప్రతి శక్తి కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమం లో పాల్గొని, వారి మాటలని ప్రజలోకి తీసుకువెళ్లి. ప్రజలను చైతన్య వంతులని చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి రాచర్ల రాములు. పిల్లి రాజశేఖర్. మల్లేశం. కంచర్ల నర్సయ్య. బాలే గంగ స్వామి. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి పెద్ద పీట వేసిందే కాంగ్రెస్ పార్టీ



**కల్వకుర్తి.ఏప్రిల్ 27 మన వార్త ప్రతినిధి**

కాయితీ విజయ్ కుమార్ రెడ్డికల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుఏఐసిసి, పి.సి.సి. పిలుపు మేరకు మన కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సూచన మేరకు ఈరోజు కల్వకుర్తి మండల పరిధిలో ని బెక్కర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణ మరియుగాంధీ శాంతి సందేశంగడప గడపకు వెళ్ళి వివరించే పాదయాత్రమండల నాయకులు గ్రామంలోని కార్యకర్తలతో కలిసి డాక్టర్ బాబ సాహెబ్ అంబేద్కర్, గాంధీ, రాజ్యాంగాన్ని పట్టుకొని గ్రామంలో ప్రతి గడప గడపకు వెళ్ళి కరపత్రాలు పంచుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఏ విధంగా అణిచి వేస్తుందో వివరిస్తూ పాదయాత్ర చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా జరగని బీసీ కుల గణన చేసి అలాగే ఎస్సీ వర్గీకరణ బిల్లు ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మన కాంగ్రెస్ ప్రభుత్వానికె దక్కిందన్నారు. ఎలక్షన్లో చెప్పిన హామీలను నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గడపగడపకు తిరిగి చెప్పడం జరిగింది. అదే విధంగా టిఆర్ఎస్ పార్టీ గత 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కోట్లాది రూపాయలు అక్రమార్జన తో సంపాదించిన డబ్బుతో బిఆర్ఎస్ పార్టీ రజీతోత్చవాల పేరుతో జరిగే సభకు ప్రజలను డబ్బులు ఇచ్చి తరలిస్తున్నారు. పేదల సంక్షేమానికి పాటు పడే కాంగ్రెస్ 6 గ్యారంటీలు ఆర్థిక పరిస్తితి రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు విశిష్టంగా కృషి చేస్తుంది. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని మాయమాటలు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అండగా ఉన్నారు. మాజీ మండల అధ్యక్షులు బాల్ రెడ్డి,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లె పల్లి జగన్, కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు దళపతి గౌడ్, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బీస బాల్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మావిళ్ళ పల్లి వంశీ, భరత్ రెడ్డి, బండి సుదర్శన్, గ్రామస్తులు నారాయణ రెడ్డి, కృష్ణ రెడ్డి, అర్జున్, శివా రెడ్డి, భగవంతు, వెంకట్ రెడ్డి ,పరిశరాములు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ జండా ఆవిష్కరించిన తాజా మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్



**గజ్వేల్ ఏప్రిల్ 27 (మన వార్త ప్రతినిధి జీ మురళి )**

బి ఆర్ ఎస్ పార్టీ రజితోత్సవ సభకు బయలుదేరుతున్న సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 12వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించిన తాజా మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ రజితోత్సవ సభకు చలో వరంగల్ కు పెద్ద బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఎత్తున తరలి వెల్లడం జరుగుతుందని, కెసిఆర్ మాటలు వినడానికి ఎంతో మంది ఎదురుచూస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బి ఆర్ ఎస్ జండా ఆవిష్కరించిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



**గజ్వేల్ ఏప్రిల్ 27 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 18 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్, కృష్ణారెడ్డి ,సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, మాట్లాడుతూ చలో వరంగల్ కు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ నుండి పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ శ్రేణులు తరలి వెళ్లడం జరుగుతుందని, 18 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బైకు చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి



**చిన్న శంకరంపేట (మన వార్త ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 27**

చిన్న శంకరంపేట మండలం కొరివి పల్లి గ్రామ శివారులో కుక్కను తప్పించబడి తన బైక్ చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది, ఎస్ఐ నారాయణ గౌడ్ కథనం ప్రకారం చిన్న శంకరంపేట మండలం మదూరు గ్రామానికి చెందిన సంధి గల ఎల్లం(48) తన బైక్ పై మెదక్ వెళ్తుండగా కొరివి పల్లి గ్రామ శివారులో కుక్కను తప్పించబోయి చెట్టుకు ఢీకొనడంతో ఎల్లం మృతి చెందడం జరిగిందని, మృతుడి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు,

# ధాన్యం కొనుగోలులో సమస్యలకు టోల్ ఫ్రీ నెంబర్



**-జిల్లా మేనేజర్, పౌర సరఫరాల శాఖ అధికారి కార్యాలయం లో కంట్రోల్ రూం ఏర్పాటు...**
**-టోల్ ఫ్రీ నెంబర్, కంట్రోల్ రూమ్...**
**-సేవలను వినియోగించుకోవాలి...**
**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్...**

**ములుగు ఏప్రిల్ 27 మనవార్త**

జిల్లాలో ప్రస్తుత వేసవిలో ధాన్యం అమ్మకాలలో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు నెలకొని ఉంటే, వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా జిల్లా మేనేజర్, పౌర సరఫరాల శాఖ అధికారి కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, టోల్ ఫ్రీ నెంబర్ 9347416178 కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కంట్రోల్ రూమ్ కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, నిర్ణీత వేళల్లో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ధాన్యం అమ్మకాలలో ఏమైనా సమస్యలు ఉంటే, కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9347416178 కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని అన్నారు.ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులు ఉంటే సెల్ నెంబర్ 9347416178 కు వాట్సాప్ ద్వారా కూడా సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు.జిల్లా లోని రైతుల సౌకర్యార్థం నెలకొల్పిన కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు కల్పించాలి..



**-ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి...**
**-కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు తరలించాలి...**
**-కొనుగోలు కేంద్రాల సంబంధిత అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు పోచంపల్లి మండలంలోని భూదాన్ పోచంపల్లి జూలూరు పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి ఆదివారం రోజు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం తగదని , నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ధాన్యం కొనుగోళ్ల జాప్యానికి సంబంధిత బీబీనగర్ , జూలూరు పిఏసిఎస్ సీఈవో అధికారులకు షోకాస్ నోటీసు జారీ చేయాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. మాయిచ్చర్ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రవాణా చేపట్టి మిల్లులకు తరలించాలన్నారు. ఇకనైనా ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రైతులకు నీడ కొరకు టెంట్ ఏర్పాటు చేయాలని , త్రాగునీరు వసతి కల్పించాలని , వడదెబ్బ తగలకుండా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచు కోవాలన్నారు. అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకుని రైతులు తమ ధాన్యాన్ని భద్రపరుచుకునేందుకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచు కోవాలన్నారు. రైతులు ధాన్యంను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన నాటినుండి తేమశాతం వచ్చేవరకు ప్రతిరోజు తేమశాతం పరిశీలిస్తూ రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సివిల్ సప్లై అధికారులు ఏఎస్ఓ రోజా రాణి , ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి



**-ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టాలి...**
**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిని స్వయంగా పరిశీలించేందుకు కలెక్టర్ పోచంపల్లి మండలంలోని వంకమామిడి గ్రామంలో ఆదివారం రోజు పర్యటించి లబ్ధి దారులతో మాట్లాడారు. వారం రోజుల్లో 40 ఇండ్లు బేస్మెట్ వరకు పూర్తవుతున్నందున కలెక్టర్ అధికారులను అభినందించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు రాములు స్పందిస్తూ తనకు బేస్మెంట్ కట్టగానే లక్ష రూపాయలు తన ఖాతాలో జమ చేసినందుకు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లు నిర్మాణం పూర్తి కాగానే శాసనసభ్యులను, మిమ్మల్ని గృహప్రవేశానికి పిలుస్తానని తప్పనిసరిగా రావాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశాడు. ఈ సందర్భంగా ఇల్లు మొదలు పెట్టని 27 మంది లబ్ధిదారులతో మాట్లాడుతూ...లబ్ధిదారులందరూ కమిటీ వేసుకోవాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమయ్యే సామాగ్రిని ఉమ్మడిగా కొనుగోలు చేస్తే ఆర్థిక భారం తగ్గుతుందని కలెక్టర్ సూచించారు అదేవిధంగా మహిళలు తమ సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు పొంది త్వరిత గతిన మొదలు పెట్టాలని మహిళలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి తాసిల్దార్ ఎంపీడీవో తదితర అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సెలవుల్లో పిల్లలు జాగ్రత్త...



**–ఉపాధ్యాయుడు తీగల రమేష్..**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 27 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
పాఠశాలలకు వేసవి సెలవులు రావడంతో పిల్లలపై ప్రత్యేక భద్రత పై ద్రుష్టి సారించాలని ఇల్లంతకుంట వాణినికేతన్ హై స్కూల్ లో ఉపాధ్యాయుడు తీగల రమేష్ సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మాట్లాడుతూ పాఠశాలలకు వేసవి సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని,ఎండాకాలం స్కూల్ సెలవు దినంలో పిల్లలు తమ గ్రామీణ ప్రాంతాల్లోని చెరువుల్లో ఈతలు కొట్టడానికి వెళ్తారని,అందువలన ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై కొంత ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అలాగే పిల్లలు సెలవుల్లో ఉదయం నుంచి రాత్రి నిద్రించే వరకు ఫోన్లతోనే గడుపుతారు. దీంతో చురుకుదనం తగ్గిపోతుందని అన్నారు. పిల్లలకు బంధాలు అనుబంధాల విలువ తెలుసుకునేందుకు జీవితాలను మార్చే పుస్తకాలను చదివేందుకు జ్ఞాన సముపార్జనకు న్యూస్ పేపర్ రీడింగ్ అలవాటుగా మార్చుకునేందుకు సెలవుల్లో ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు. విద్యార్థుల గురించి చదువుతోని భవిష్యత్తు ఎంతో బాగుంటుంది అని ముఖ్యంగా 10వ తరగతి పూర్తయిన విద్యార్థులకు ఈ సెలవులు అత్యంత కీలకం లక్ష్యం వైపు తొలి అడుగు వేసేందుకు చాలా విషయాలు తెలుసుకోవాలన్నారు. లక్ష్యం దిశగా అడుగులు సజావుగా పడాలంటే ఎలాంటి నైపుణ్యాలను నేర్చుకోవాలి అనే అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలి. కాబట్టి పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు పడద్దని ఉపాధ్యాయుడు తీగల రమేష్ విద్యార్థుల గురించి ఒక రచనగా ఎన్నుకొని "ఓ విద్యార్థి వీరుడా రేపటి భావి పౌరుడా"నీ భవిష్యత్తు ప్రశ్నగా మారేన ఓ వీరుడా". చదవంటే శ్రద్ధ లేదు ఆటల మీద మక్కువ లేదు నీ ధ్యాసంతా ఫోను మీద రా ఓ వీరుడా. నీ మనసంతా ఫోన్ మీద రా. మేలుకో యువతరమా తెలుసుకో నీ విలువను బంగారు భవిష్యత్తు బాటలోన సాగిపో" అని వివరించారు.

## ముందస్తు సమాచారం లేకుండానే విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఇల్లంతకుంట ఏప్రిల్ 27 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలో పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత ఒకరోజు ముందు సమాచారం ఇవ్వాలని అంటున్న ప్రజలు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు సెస్ డిపార్ట్మెంట్ వాళ్ళు. విద్యుత్ స్తంబాల మార్పిడి పేరుతో ఇల్లంతకుంట మండల కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఒకవైపు తీవ్రమైన ఎండ వేడిమి,ఉక్కపోత,మరో వైపు చేతులైనా కడ్డుక్కుందాం అంటే నీళ్లు లేని దుస్థితి. కనీసం ముందస్తు సమాచారం ఇవ్వాలనే ఆలోచన లేకపోయిందంటూ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజోపయోగ పనులు జరుతున్నప్పటికి విద్యుత్ అంతరాయం గురించి కూడా ఆ ఏరియా వాళ్లకు ఒకరోజు ముందు సమాచారం ఇవ్వాలి కదా అంటున్న ప్రజలు. దీనిపై సంబంధిత అధికారులు దృష్టి సారించి మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతున్న ప్రజలు.

## కెనడా(టోరంటో)లో బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు




**ఇల్లంతకుంట ఏప్రిల్ 27 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
తెలంగాణ రాష్ట్రం లోని వరంగల్ (ఎల్కతుర్తి) లో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు చరిత్ర లో నిలిచిపోయే భారీ బహిరంగ సభకు మద్దతుగా కెనడా లోని (టొరంటో)లో రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ యువ నాయకులు బట్టు సాయి సుమంత్,అతని మిత్రులు కలిసి ఆదివారం ఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. వీరిలో తెలంగాణ లోని పలు జిల్లాలకు చెందిన యువకులు,వున్నారు.

## తెలంగాణ రాష్ట్ర టీమ్ కోచ్ గా ఎంపిక



**గంభీరావుపేట్ ఏప్రిల్ 27 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తూ మరియు ఎస్జీఎఫ్ అండర్ 19 సిద్దిపేట జిల్లా జి ఎన్ స్పోర్ట్స్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన టేకుమల్ల వెంకటేష్ ఏప్రిల్ 30వ తేదీ నుండి మే 5వ తేదీ వరకు ఢిల్లీలోని చత్రపతి స్టేడియంలో జరిగే జాతీయస్థాయి ఎస్జీఎఫ్ అండర్ 19 కోకో పోటీలకు తెలంగాణ నుండి పాల్గొనే తెలంగాణ రాష్ట్ర బాలుర కోకో టీంకు కోచ్ గా ఎంపిక కావడం జరిగినది. వెంకటేష్ ఎంపిక పట్ల మిత్రులు, శ్రేయోభిలాషులు, క్రీడాభిమానులు అందరూ జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం హర్షం వ్యక్తం చేశారు.

## మేడే వాల్ పోస్టర్ ఆవిష్కరణ...




**శంకరపట్నం:ఎప్రిల్ 27(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కేశవపట్నం అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో ఏఐటీయూసీ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ.. శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లో ఏఐటీయూసీ జెండాలు ఎగరవేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. మే 1న మేడే రోజు ఒక పండుగల జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఓసి మండల కార్యదర్శి కన్నం సదానందం,ఏఐటిసి మండల కార్యదర్శి ఎండి బాదుల్లా,జిల్లా నాయకులు రేగుల కుమార్,బొజ్జ సదానందం,మేకల పరమేష్,బూర్తుల శ్రీనివాస్,గోదారి లక్ష్మణ్,మండల నాయకులు గోదారి కొమురయ్య,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ చలో వరంగల్ సభ భారీగా తరలి వెళ్లిన నాయకులు



**గంభీరావుపేట ఏప్రిల్ 27 మన వార్త ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఆదివారం రోజు, బి ఆర్ ఎస్ తలపెట్టిన చలో వరంగల్ సభ కు ప్రజలను పెద్ద ఎత్తున తరలిస్తున్నామని, టౌన్ అధ్యక్షుడు వెంకట యాదవ్ సభకు దాదాపు 15 లక్షల నుండి 20 లక్షల జనాలు వచ్చి విజయవంతం చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ ఆదేశాల మేరకు మండలంలోని దాదాపు 3,000 మందిని తరలిస్తున్నామని చెప్పారు సెస్ డైరెక్టర్ నారాయణరావు మాట్లాడుతూ ఈరోజు జరగబోయే టిఆర్ఎస్ రజితో తో సభకు గ్రామ అధ్యక్షుల నుండి యూత్ అధ్యక్షులు యువత రైతులు ప్రజలు పెద్ద మొత్తంలో వస్తున్నారని కెసిఆర్ ఏం మాట్లాడుతారు విందామని సభకు భారీ ఎత్తున ప్రజలు వస్తారని చెప్పారు,, ఈ కార్యక్రమంలో వెంకటస్వామి గౌడ్ , వెంకట్ యాదవ్ నారాయణరావు, లక్ష్మణ్, మండల అధ్యక్షురాలు కళావతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలవ, మాజీ వార్డ్ మెంబర్ శ్రీమతి, నిరంజన్, కూర సురేష్, కిషన్ రావు, కమలాకర్ ఏకాదండి సామి, ఆనందం శ్రీనివాస్ గౌడ్ వెంకట్ స్వామి గౌడ్, రవి, రాజు, బట్టు శంకర్, యువ నాయకులు కార్యకర్తలు ప్రజలు తరలి వెళ్లారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు బయలుదేరిన మర్రిపల్లిగూడెం బిఆర్ఎస్ నాయకులు



**కమలాపూర్ ఏప్రిల్ 27(మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)**
ఆదివారం ఎల్కతుర్తిలో జరిగె బిఆర్ఎస్ రజతోత్సవ సభకు హాజరయ్యేందుకు కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడె%శీ% గ్రామం నుండి పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆవిర్భావ వేడుకలకు వెళ్లేందుకు గ్రామ శాక అధ్యక్షులు కదురు తిరుపతి జెండా ఊపి ప్రారంభించారు. నాయకులు, కార్యకర్తలు అందరు కలిసి పెద్ద ఎత్తున సభాస్థలానికి తరలివెళ్లారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సభను సక్సెస్ చేయడమే మా లక్ష్యమని ఈ సందర్భంగా మాట్లాడుతు కదురు తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏలిమి కుమారస్వామి,ఇనుగాల ఐలయ్య, బండారి తిరుపతి,వేముల మల్లికార్జున్, చెంచు మహేందర్,ఇనుగాల సుమంత్,విద్యార్థి నాయకుడు కొలను రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు..



**–జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహణ..**

**వేములవాడ , ఏప్రిల్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులు ఔట్ సోర్సింగ్ ప్రాతిపాదికన భర్తీ చేసేందుకు ఆదివారం ఇంటర్వ్యూలు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన నిర్వహించారు. పలు విభాగాల్లో 50 టెక్నికల్, నాన్ టెక్నికల్ పోస్టుల భర్తీకి ఇదివరకే అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించగా ఆదివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. లక్ష్మీనారాయణ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు డా. లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధి కల్పనా అధికారి రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభ కాంగ్రెస్ పతనానికి నాంది



**హుజురాబాద్,ఏప్రిల్ 27( మన వార్త ప్రతినిధి):**
బిఆర్ఎస్ రజతోత్సవ సభ కాంగ్రెస్ పతనానికి నాంది అని 30 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు తెలిపారు. హుజురాబాద్ పట్టణంలోని 30 వ వార్డు (విద్యానగర్) లో బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణను చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన సందర్భంగా 25 సంవత్సరాల రజతోత్సవ వేడుకల సందర్భంగా 30 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణను 30 వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను నమ్మించి ప్రజలను మోసం చేసిందని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామన్నారు. కానీ 16 నెలలు గడిచినా ఒక్క హామీ పూర్తిగా అమలవలేదని పేర్కొన్నారు. మహిళలకు నెలకు 2500, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఆసరా పెన్షన్లు,ఈ హామీలు ఇంకా నెరవేరలేదని, ప్రభుత్వ హామీలను నెరవేర్చే వరకు పోరాడుతానని, రైతులకు న్యాయం జరగట్లేదని, రైతుబంధు, రుణమాఫీ, రైతు భీమా, 24 గంటల కరెంట్ వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా అన్యాయం చేస్తోందన్నారు. కేసీఆర్ కంటికి రెప్పలా కాపాడిన రైతులను ఈ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబతారని, మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారం చేజిక్కించుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్ర రాజ్ కుమార్, ఎర్ర సంపత్, దిల్ శ్రీనివాస్, పూసల శేషాద్రి రెడ్డి, అలాగే వార్డు ప్రముఖులు దాస్యం రామస్వామి, రామారపు రాజశేఖర్, మంతెన రమేష్, నార్లగిరి గణేష్, మహమ్మద్ సర్దార్, మహ్మద్ హుస్సేన్, రావుల వేణు, గుజ్జేటి రమేష్, కిషోర్, తుపుకారి శ్రీనివాస్, పున్నం నర్సయ్య, కుడికాల చందు, తిరుమలేష్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ



**గంభీరావుపేట, ఏప్రిల్ 27 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేట గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితె దర్శించుకున్నారు. స్వామి వారికి పూజా కార్యక్రమం పూర్తయిన అనంతరం ఆలయ అర్చకులు శాలువాతో ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్రను కలెక్టర్, ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఆలయ విశిష్టత, ప్రత్యేకత గురించి స్థానికులు వివరించారు. ఆలయ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, గ్రామంలో ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి పలు అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మారుతి రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్సై ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ వీక్షణ...



**జమ్మికుంట, ఏప్రిల్ 27( మన వార్త ప్రతినిధి ):**
ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ 121వ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి హాజరై పార్టీ శ్రేణులతో వీక్షించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీలోనీ 178 బూత్ లో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో మహిళా మోర్చ అధికార ప్రతినిధి కంకణాల రమాదేవి గృహంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని కార్యకర్తలతో కలిసి జిల్లా అధ్యక్షుడు కృష్ణా రెడ్డి వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పాహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో మరణించిన భారతీయులను చూసి దేశ ప్రజలందరి రక్తం మరుగుతుందని, దేశం ఒక తాటి పైకి వచ్చిందని, ప్రపంచ దేశాలు కూడా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశానికి మద్దతుగా నిలుస్తున్నాయని, మోడీ తన మనుషులో మాట చెప్పారని తెలిపారు.కెసిఆర్ వజ్రోత్సవ సభ పేరిట సంబరాలు చేసుకోవడానికి సమయం దొరికింది కానీ ఉగ్రదాడిని ఖండించడానికి మాత్రం సమయం దొరకలేదా అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇంచార్జ్ ప్రవీణ్ రెడ్డి, పట్టణ సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, ఆవాల రాజిరెడ్డి, దొంతుల రాజు కుమార్, బచ్చు శివన్న, మోతె స్వామి, పల్లపు రవి, కైలాసకొటి గణేష్, ఇటుకాల స్వరూప, ముకుందా సుధాకర్, కొండపర్తి ప్రవీణ్, బూరుగుపల్లి రాము, యగ్గని చందు, కేశ స్వరూప, కనుమల్ల లక్ష్మి, కొంద్రా సులోచన, గండికోట సమ్మయ్య, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

## పహాల్గాం మృతులకు సియస్ఐ చర్చి నివాళులు




**హనుమకొండ ఏప్రిల్ 27(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ సియస్ఐ చర్చి లో ఆదివారం ప్రార్ధనల తర్వాత ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో పహాల్గమ్ ఉగ్రవాద దాడిలో చనిపోయిన వారందరికీ చర్చి సభ్యులు అశ్రునివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా దక్షిణ ఇండియా క్రైస్తవ సంఘ పాస్టర్ రెవ. ఆర్. సుప్రియ దర్శిని సర్వేశ్ మాట్లాడుతూ భారత దేశంలో ఎన్నో మతాలు, సంస్కృతులు , భాషలు మాట్లాడేవారు కలిసి మెలసి జీవించాలని, భిన్నత్వంలో ఏకత్వం మన ఐక్యతకు మూలమని అన్నారు. పహాల్గమ్ లో ఉగ్రవాద దాడిని హేయమైన చర్యగా ఖండిస్తూ, సమస్యలు శాంతియుత మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. చర్చి కార్యదర్శి డా. యం. సామ్యూల్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ హింస ఏ రూపంలో ఉన్నా, ఏ మతంలో ఉన్నా ఖండించాల్సిందేనని, అన్ని మతాలు పరస్పర గౌరవం కలిగి ఉండాలని, 'నిన్ను వలే నీ పొరుగువాని ప్రేమించు' అనే క్రీస్తు సూక్తిని అనుసరిస్తూ, వసుధైక కుటుంబంలా ప్రజలు బ్రతకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి సభ్యులు అందరూ పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి తమ నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో డీకన్. యం. ఏసురత్నం, జి. రిబ్కా జాన్, యం. ఉష మార్తా, యన్. దేవిడ్సన్, కే. సుమిత్ర పాల్, కే. రిబ్కా సంజీవ రావు,వి. దేవస్మరన్,టి. విజిత ప్రియా,ఐ. కరుణాకర్, కే. సుహాసిని వరుణ్, తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత..




**జమ్మికుంట, ఏప్రిల్ 27( మన వార్త ప్రతినిధి ):**
అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ వరంగంటి రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం ఆదివారం పోలీసులు పెట్రోల్ చేస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా నాలుగు ఇసుక ట్రాక్టర్ల ను పట్టుకొని కేశవేణి వెంకటేశం, రాచపల్లి రమేష్ ,గరిగంటి మధుకర్, వాసాల వినయ్ లపై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయుల సమ్మేళనం



**చిన్న శంకరం పేట (మన వార్త ప్రతినిధి నరేందర్)ఏప్రిల్ 27**
ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ తల్లి నీడలో అన్నట్లు గత 18 ఏళ్ళ క్రితం ఒకే పాఠశాలలో చదివి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం కోసం మిత్రులందరికీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకున్నారు.మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండలం చందంపేట్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007 బ్యాచుకు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు,శిష్యుల ఎదుగుదలే గురు దక్షిణగా భావించి పూజలైన గురువుల సమక్షంలో 18 సంవత్సరాల మిత్ర అపూర్వ కలయుక కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు అనంతరం వారికి విద్య బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు శాలువతో సన్మానించారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గత 18 ఏళ్ల క్రితం ఒకే పాఠశాలలో చదువుకొని జీవిత పయనంలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులుగా మరికొంతమంది వివిధ రంగాల్లో తోపాటు వ్యాపారంలో స్థిరపడ్డారు వ్యాపారంలో స్థిర పడ్డమని చిన్నప్పుడు తాము చేసిన అల్లరి పనులను గుర్తు చేసుకుంటూ ఒకరికొకరు సంతోషాన్ని పంచుకున్నారు ఎంత ఎత్తుకు ఎదిగిన చదువు చెప్పిన గురువులను తల్లిదండ్రులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సమాజంలో ఉపాధ్యాయులకున్న గౌరవం ఎనలేనిదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు కుమార్, లింభాజీ, అప్పలనాయుడు, నాగరాజు, రమేష్, రాములు, అంజయ్య, విద్యార్థిని విద్యార్థులు ,రమ్యశ్రీ, రేణుక, చైతన్య, అమరావతి, మమత, మాధవి, చిట్టి, స్వాతి, ప్రభ, రవి ,వినయ్, నరేష్, శ్రీకాంత్, అవినాష్, నవీన్, మహేష్, ప్రవీణ్ కుమార్, నాగరాజ్, గణేష్, శ్రావణ్ కుమార్, , ప్రభాకర్, అశోక్, సంజీవ్, సుధాకర్, మహేష్, నాగరాజు, షాదుల్లా,, శ్రీకాంత్, మహేష్ ,తోటి విద్యార్థులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా తలారి లింగం ఎన్నిక



**-మూడోసారి ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు ధన్యవాదాలు తలారి లింగం...**

**చేగుంట(మన వార్త ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 27**
మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో ముదిరాజ్ యువజన సంఘం నూతన ఎన్నికలు నిర్వహించారు, ఓటింగ్ ద్వారానే ముచ్చటగా మూడోసారి ముదిరాజ్ అధ్యక్షుడు తలారి లింగం గెలుపొందాడు అధ్యక్షుడు తలారీ లింగం మాట్లాడుతూ, నాపై నమ్మకం ఉంచి నన్ను మూడోసారి అధ్యక్షుడిగా గెలిపించినందుకు సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటూ, కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ ఎటువంటి ఇబ్బందులు రాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటానని, సంఘం ను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు, ముదిరాజ్ అధ్యక్షుడుగా తలారి లింగం, ఉపాధ్యక్షుడుగా దుంపల రాజు, ప్రధాన కార్యదర్శిగా చింతల సిద్ధిరాములు, కోశాధికారి తిరుపతి, ప్రశాంత్, సహాయ కార్యదర్శిగా వెంకటేష్, ఎన్నికయ్యారు, ఎన్నికకు సహకరించిన ముదిరాజ్ సంఘ సభ్యులకు నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు,

## పట్టణ మండల ఆర్యవైశ్య మహాసభ సంఘంఆధ్వర్యంలో అమావాస్య భోజన ప్రసాద వితరణ



**ఏప్రిల్ 27 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ బస్సు స్టాండ్ ఆవరణలో ఆదివారం ఆర్యవైశ్య మహా సభ పట్టణ మండల సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ కొబ్బరి కాయ కొట్టి వాసవి కన్యకాపరమేశ్వరి దేవికి పూజలు నిర్వహించి అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన తోపాటు పట్టణ, మండల ఆర్యవైశ్య మహాసభ సంఘం అధ్యక్షులు వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్ లు మాట్లాడుతూ ప్రతి నెల దాతల సహకారంతో ప్రతి అమావాస్య రోజున బోజన ప్రసాదాలు వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దాతల అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ లాంటి సేవా కార్యక్రమాలు ఆర్యవైశ్యుల అందరి సహకారంతో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సూమరు 300 మందికి అన్న ప్రసాదం పంపిణీ చెయ్యడం జరిగింది అమావాస్య టీం సభ్యులు గార్లపాటి శ్రీనివాసులు,సంబు ముత్యాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల నాయకులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్, రికార్డ్ గ్రేటర్ అసోసియేషన్, కిరణం అసోసియేషన్ పట్టణ, మండల సంఘం, వాసవి క్లబ్ ఆవోప, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నియంత్రణలో శ్రమించిన అధికారులకు డీజీపీ చేతుల మీదుగా రివార్డులు



**వరంగల్ ఏప్రిల్ 27(మనవార్త ప్రతినిధి)**: విస్తృత స్థాయిలో మత్తు పదార్థాలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులకు రాష్ట్ర డీజీపి చేతుల మీదుగా రివార్డులు అందుకున్నారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో శనివారం రాత్రి హైదరాబాద్ డీజీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యాంటీ నార్కోటిక్స్ అధ్వర్యంలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను పట్టుకొవడం శ్రమించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఇన్స్ స్పెక్టర్లు కరుణాకర్, సుధాకర్ రెడ్డి, సార్ల రాజు, శ్రీధర్ ను రాష్ట్ర డీజీపీ డా.జితేందర్ అభినందించి రివార్డులను అందజేసారు. ఈ నందర్భంగా రివార్డులను అందుకున్న అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

## మానవత్వం చాటుకున్న స్నేహితులు1998/1999 పదివ తరగతి బ్యాచ్ వెల్జాల్ హై స్కూల్



**ఏప్రిల్ 27 మన వార్త ప్రతినిధి**
వెల్జాల్ హై స్కూల్ లో కలిసిమెలిసి చదువుకున్న రోజుల్లో ఆడుతూ పాడుతూ తిరిగిన ఒక తీపి జ్ఞాపకం కలసి ఆడుకున్న రోజుల్లో ఒక చిన్ననాటి ఫ్రెండ్ గ్రామం చెన్నంపల్లి, (మండలం) తలకొండపల్లి (జిల్లా) రంగారెడ్డి అయి నటు వంటి ఫ్రెండ్ బురముని రాజుఅనుకోకుండా యాక్సిడెంట్ లో మరణించడం వలన ఫ్రెండ్స్ బాధపడుతూ ఫ్రెండ్స్ రాజు భార్య పిల్లలకు మనోధైర్యంతో చెప్పుతూ తన కుటుంబానికి ఫ్రెండ్స్ అందరూ కలిసి రాజు పిల్లల చదువుల కోసం చేయి చేయి కలిపి. 50000ఆర్థిక సాయం అందించారు.తన సొంత గ్రామమైన చెన్నంపల్లి ఇంటికి పోయి ఫ్రెండ్స్ వెళ్లి ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫ్రెండ్స్.రాయిచెట్టి.ఆంజనేయులు.జ్యోతి.మల్లేష్.శేఖర్.విట్టల్.శ్రీను.శ్రీశైలం.సుల్తాన్. ఆంజనేయులు.శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలు పరిష్కరించిన పోలీసులు...



**జైనుర్ ఏప్రిల్ 26 ( మన వార్త ) ,** సిర్పూర్ యు మండలం పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా మంచినీటి సమస్యను పరిష్కరించిన పోలీసులు. ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గ్రామంలో ప్రజలు త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమకు సమాచారం అందించినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశానుసారం అడిషనల్ ఎస్పీ చిత్తరంజన్ పర్యవేక్షణలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా బోర్వెల్ వేయించడం జరిగిందన్నారు. పోలీసులు అంటే చట్టాల రక్షణ ప్రజా సంరక్షణ మరియు వారి అవసరాలు తీర్చేందుకు సామాజిక కార్యక్రమాల వంటివి నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ అన్నారు. మంచినీటి సమస్యను పరిష్కరించినందుకు గ్రామస్తులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాని మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన వేములవాడ బిజెపి నేతలు



**-పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్....**

**వేములవాడ ఏప్రిల్ 27 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
శనివారం ప్రధానమంత్రి మోడీ మన్ కీ బాత్ 121 ఎపిసోడ్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసులో ఎల్ఈడి ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ కాశ్మీర్ ఘటన దేశ ప్రజలందరినీ ఎంతగానో భాదించిన అంశం అని అన్నారు ప్రతి చర్య తీవ్రంగా ఉంటుంది అని అన్నారు. అలాగే విద్యాభివృద్ధికి మరియు అన్ని రంగాల అభివృద్ధికి మా ప్రభుత్వం దోహదం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం గురించి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఏ ప్రధానికి చేయని ఆలోచన దేశ ప్రధాని అయి ఉండి తన మనసులో ఉన్న ఆలోచన ప్రజలతో పంచుకునే గొప్ప కార్యక్రమం మన్ కి బాత్ అని అన్నారు. ఈ ఈ కార్యక్రమం శనివారం బిజెపి ప్రతి బూతులు బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో అందరూ కూడా తిలకించడం జరిగింది అన్నారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు కోట్ల మంది వీక్షిస్తున్న మన ప్రధాన మోడి మన్ కి బాత్ అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా మార్త సత్తయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సంటి అంజిబాబు గుడిసె మనోజ్ అన్నం నరసయ్య మెరుగు లక్ష్మణ్ గుంటి కనకయ్య జవ్వాది శేఖర్ మరియు పార్టీ పట్టణ కమిటీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.